


GVMC e-Newsletter

*A Monthly e - News letter of Greater Visakhapatnam Municipal Corporation - February 2018*




**Inauguration of the City Operations Center by the Andhrapradesh CM Sri N.Chandrababu garu in GVMC.**





**City Beautification & Greenary developed by Gvmc.**



**Swachh Survekshan Citizens feedback programme at Pydah Engineering College Gambhheeram Visakhapatnam**

# అనకాపల్లి జోన్ సమగ్ర అభివృద్ధికి చర్యలు

- కమిషనర్ హరినారాయణన్

- రూ.70 లక్షలతో 5 కాంపాక్టర్స్
- రూ.18.72 లక్షలతో స్కిడ్ స్టీర్ లోడర్
- చింతావీధి, నాయుడు వీధి, స్టేషన్ రోడ్ల అభివృద్ధి విస్తరణ
- భీముని గుమ్మం పాఠశాల సందర్శన
- దేవుని గుమ్మం వెంకటేశ్వరస్వామి గుడి సందర్శన
- రూ.10 కోట్లతో 31 పనులు చేపట్టడానికి ప్రతిపాదనలు
- 2013 నుండి నేటివరక రూ.90 కోట్లతో అభివృద్ధి పనులు
- పారిశుద్ధ్య వాహనాలను ప్రారంభించిన కమిషనర్

జివిఎంసి పరిధిలోని అనకాపల్లి జోన్ సమగ్రాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్రపర్యటనలో భాగంగా అనకాపల్లి జోనల్ ఆఫీస్, స్టేషన్ రోడ్డు, చింతావీధి, నాయుడు వీధి రహదారి విస్తరణ పనులను బుధవారం ఆయన శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అనకాపల్లి జోనల్ ఆఫీస్ ప్రాంగణంలో రూ.70 లక్షలతో సమకూర్చుకున్న 5 మినీ కంపాక్టర్స్‌ను, ఒక స్కిడ్ స్టీర్ లోడర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్, స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ విశాఖ కార్యక్రమాలను స్వచ్ఛ సర్వేక్షన్ నిబంధనలకనుగుణంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనకాపల్లి, విలీన గ్రామాల పరిశుభ్రతకు రూ.2కోట్లతో స్వచ్ఛ వాహనాలు కంపాక్టర్ బిన్స్ తదితర సామగ్రి సరఫరా చేసినట్లు వివరించారు. రూ.1.03 కోట్లతో కమ్యూనిటీ హాల్, రూ.2 కోట్లతో అన్ని టాయిలెట్లను అందంగా రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. రూ.10 కోట్లతో 31 పనులను చేపట్టడానికి ప్రతిపాదనలు రూపొందించారని, కౌన్సిల్ అనుమతి వచ్చిన వెంటనే పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. 2013 నుంచి నేటివరకు అనకాపల్లి జోన్‌లో రూ.90కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. తదుపరి స్టేషన్ రోడ్డు, నాయుడు వీధి, చింతా వీధులలో రహదారి విస్తరణ పనులను పరిశీలించి ప్రజలు సహకరిస్తే మరింత అభివృద్ధికి అవకాశం ఉంటుందని అభిలసించారు.

కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు పీలా గోవిందు, సత్యనారాయణ మాట్లాడుతూ అనకాపల్లి జోన్‌కు అర్హులైన అందరికీ గృహాలు పథకం కింద 6500 గృహాలు మంజూరై వివిధ దశల్లో ఉన్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా రహదారి విస్తరణ పనులను ఏప్రిల్ నాటికి పూర్తయ్యేలా చూడాలని కమిషనర్‌ను కోరారు.

## జి.వి.ఎం.సి పాఠశాలల్లో రూ.32 లక్షలతో హెచ్.పి.సి.ఎల్ ప్రయోగశాల ఏర్పాటు
## కమిషనర్ హరినారాయణన్

**-రూ.32 లక్షలతో జీవీఎంసీ 15 పాఠశాలల్లో సైన్స్ లేబొరేటరీలు**
**-మార్చి 31లోగా ఏర్పాటుకు హెచ్.పి.సి.ఎల్ అంగీకారం**
**-విద్య కోసం వితరణ పట్ల కమిషనర్ అభినందన**
**-హెచ్.పి.సి.ఎల్ ఇన్‌ఛార్జి జి.ఎం.ఎన్ రామారావు ప్రశంస**

జి.వి.ఎం.సి పరిధిలోని 15 పాఠశాలల్లో సైన్స్ లేబొరేటరీలు ఏర్పాటు చేయడానికి రూ.32 లక్షలు హెచ్.పి.సి.ఎల్ అందజేసినట్లు కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. తన ఛాంబర్‌లో శుక్రవారం ఆయన హెచ్.పి.సి.ఎల్ ఇన్‌ఛార్జి జి.ఎం.ఎన్.రామారావులు అవగాహనా ఒప్పందంపై సంతకాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విద్య కోసం హెచ్.పి.సి.ఎల్ వితరణ అభినందనీయమన్నారు. మార్చి 31వ తేదీలోగా లేబొరేటరీలు ఏర్పాటు పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. జీవీఎంసీ అంగీకారం పట్ల ఇన్‌ఛార్జి ప్రశంసించారు.

## బీచ్‌ఫ్రంట్ రీ డవ్‌లప్‌మెంట్ మాస్టర్‌ప్లాన్‌ను అత్యంత ఆకర్షణీయంగా ఉపయోగకరంగా రూపొందించండి
## జిల్లా కలెక్టర్, ప్రత్యేక అధికారి ప్రవీణ్‌కుమార్

విశాఖపట్నం జోన్ ఫ్రంట్ రీ డవ్‌లప్‌మెంట్ మాస్టర్ ప్లాన్‌ను అత్యంత ఆకర్షణీయంగా, ఉపయోగకరంగా రూపొందించాలని జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ప్రత్యేక అధికారి ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాల్‌లో మాస్టర్‌ప్లాన్ రూపొందించే ఐ.ఎన్.ఐ (ఐ.ఎన్.ఐ డిజైన్ స్టూడియో ప్రైవేట్ లిమిటెడ్) సంస్థ ప్రతినిధులు, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్, మాస్టర్‌ప్లాన్ స్టేక్‌హోల్డర్స్‌తో శుక్రవారం ఆయన సమావేశమయ్యారు. బీచ్‌ఫ్రంట్‌లో అభివృద్ధి చేయాల్సిన పార్కులు, పార్కింగ్, రెస్ట్ రూంలు, పిక్‌నిక్ ఫెసిలిటీస్, ఫిషింగ్, రిక్రియేషనల్ ప్లే గ్రౌండ్స్, ఇ కాలనీ బయోడైవర్సిటీతో పురాతన జీవనశైలి ప్రకారం మాస్టర్‌ప్లాన్ వుండాలని సూచించారు. కమిషనర్ హరినారాయణన్ సమావేశం నేపథ్యం, లక్ష్యాలను గురించి వివరించారు. ఐ.ఎన్.ఐ సంస్థ ప్రతినిధులు ప్రాజెక్టు పరిధి, సైట్ ఎనాలసిస్, మాస్టర్‌ప్లాన్ గురించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్కే బీచ్ ఫ్రంట్, బీచ్ ప్రాంతాలలో అభివృద్ధికి దోహదపడేలా పర్యాటక శాఖతో సమన్వయపరుచుకుని మాస్టర్‌ప్లాన్ సమగ్రంగా రూపొందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిసిపి మహేంద్రపాత్రుడు, ఎస్ఇ వినయ్‌కుమార్, వివిధ సంస్థలకు చెందిన అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## బల్క్ వేస్ట్ జనరేటర్స్ కంపోస్టింగ్ యంత్రాలను ఏర్పాటు చేసుకోవడం ప్రశంసనీయం కమిషనర్ హరినారాయణన్

- స్వచ్ఛభారత్‌కు దోహదపడాలి
- కంపోస్టింగ్‌తో పరిశుభ్రత - ఆదాయం
- అందరు ఆర్‌డబ్ల్యుఓలు, హోటల్ యజమానులు ఆదర్శంగా తీసుకోవాలి
- లేన్సమ్ గ్రీన్స్ అపార్ట్‌మెంట్స్, న్యూరామసాయి పార్లర్, రెస్టారెంట్‌కు అభినందనలు
- స్వచ్ఛతకు సహకరించాలి - స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంక్ సాధించాలి.

బల్క్ వేస్ట్ జనరేటర్స్ కంపోస్టింగ్ యంత్రాలను ఏర్పాటు చేసుకోవడం ప్రశంసనీయమని జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. శుక్రవారం నాలుగో జోన్ మాధవధార, మురళీనగర్‌లో కంపోస్టింగ్ ఎట్‌సోర్స్ యంత్రాలను పరిశీలించారు. మాధవధారలోని న్యూరామసాయి పార్లర్ అండ్ రెస్టారెంట్ రూ.5.40 లక్షలతో రోజుకు 100 కేజీల కంపోస్ట్ తయారీ యంత్రాన్ని కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ ప్రొప్రయిటర్ రమణ కంపోస్ట్ యంత్రం వివరాలను తెలిపారు. అనంతరం లేన్సమ్ గ్రీన్స్ అపార్ట్‌మెంట్స్ ఏర్పాటు చేసుకున్న కంపోస్టింగ్ యంత్రాలను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అపార్ట్‌మెంట్స్ సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రాజా, అబ్దుల్‌బేగ్‌లు కంపోస్టింగ్ యంత్రాల పనితీరు, తయారీ గురించి వివరించారు. లేన్‌సమ్ అపార్ట్‌మెంట్స్, న్యూరామసాయి పార్లర్ యజమానుల మాదిరిగా నగరంలోని బల్క్ వేస్ట్ జనరేటర్స్ ముందుకొచ్చి కంపోస్ట్ యంత్రాలు ఏర్పాటు చేసుకోవాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో సీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ ఎ.హేమంత్, జోనల్ కమిషనర్ ఎన్.రమణమూర్తి, ఏఎంహెచ్‌ఓ డాక్టర్ మురళీమోహన్, శానటరీ ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## యారాడ బీచ్ రోడ్డు పనులు వేగవంతం చేయండి

– కమిషనర్ హరినారాయణన్

యారాడ బీచ్ రోడ్డు పనులను వేగవంతం చేయాలని జి.వి.ఎం.సి. కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్రపర్యటనలో భాగంగా సోమవారం 45వ వార్డులో పర్యటించి రహదారి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా బీచ్‌ను చెత్త లేకుండా నిర్వహించాలని గ్రామస్తుందలకు తెలిపారు. పరిశుభ్రత కు ప్రాధాన్యాత నివ్వాలని పరిశుభ్రతతోనే పర్యాటకులను ఆకట్టుకోవాలని కోరారు. అనంతరం కాకరలోవ ప్రజా మరుగుదొడ్లను పరిశీలంచి సంతృప్తి వ్యక్తం చేశారు. తదుపరి 45వ వార్డునకు చెందిన డ్రెయిన్, కల్వర్టు పనులను పరిశీలించారు. పాత గాజువాక పంతులు గారి మేడ వద్ద, సర్వీస్ రోడ్లను వేయాలని కమిషనర్ ఆదేశించారు.

పర్యటనలో ఎస్.ఇ. శివ ప్రసాద్ రాజు, ఇఇ చిరంజీవి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# డ్రెయిన్లు, కాలువలు, మ్యాన్‌హోల్స్ పరిశుభ్రపరచండి

**- కమిషనర్ హరినారాయణన్**

- 19వ వార్డు కార్యాలయ సందర్శన
- పితాని వీధి, పితానిదిబ్బలో పర్యటన
- మ్యాన్‌హోల్స్ ఓపెన్ చేసి, డ్రెయిన్లు, కాలువలు పరిశుభ్రం చేయాలి
- పారిశుద్ధ్య కార్మికులు అంకిత భావంతో పనులు నిర్వహించండి
- నగరమంతా స్వచ్ఛత ప్రతిబింబించాలి

విశాఖపట్నం, ఫిబ్రవరి 8: జి.వి.ఎం.సి. 19వ వార్డు పరిధిలో డ్రెయిన్లు, కాలువలను మ్యాన్‌హోల్స్ తెరచి పరిశుభ్రం చేయాలని కమిషనర్ హరినారాయణన్ పిలుపునిచ్చారు. క్షేత్రపర్యటనలో భాగంగా 19వ వార్డు కార్యాలయాన్ని గురువారం ఆయన సందర్శించారు. అనంతరం పితాని దిబ్బ, పితాని వీధిలో పారిశుద్ధ్యాన్ని పరిశీలించి, పర్యవేక్షించారు. పేపర్, పోస్టర్ రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దాలని అభిలషించారు. పితానివీధిలో కాలువలలో చెత్తాచెదారంతో నిండి ఉండడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. క్రమబద్ధంగా కాలువలలోని చెత్తను తొలగించి శుభ్రం చేయాలని ఆదేశించారు. అనంతరం పితాని వీధిలో డ్రెయిన్లు మూసుకుపోయి, మురుగునీరు ప్రవహించకుండా ఉండడంతో చెత్తను తొలగించాలని పేర్కొన్నారు. పారిశుద్ధ్య కార్మికులు అంకితభావంతో పారిశుద్ధ్యం నిర్వహించాలని హితవు పలికారు. ఇంటింటినుంచి చెత్త సేకరణ నిర్వహించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. మేజర్ డ్రెయిన్లలో చెత్తను సక్రమంగా తొలగించాలని ఆదేశించారు. వారంలో రెండుసార్లు పెద్ద డ్రెయిన్లలో చెత్తను తొలగించడం ద్వారా ఆరోగ్య పరిసరాలకు అవకాశం ఉంటుందని అభిలషించారు.

ప్రజలు చెత్తను కాలువలు, డ్రెయిన్లలో వేయవద్దని అభిప్రాయపడ్డారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నా, గెడ్డలు, కాలువలలో చెత్త వేయడం వలన దోమలు పెరిగి అనారోగ్య వాతావరణం నెలకొంటోందని పేర్కొన్నారు. పారిశుద్ధ్య కార్మికులు ఎంత కష్టపడినా ప్రజల సహకారం ఉండాలని అభిలషించారు. అదేవిధంగా నగరమంతా 19వ వార్డు అంతా స్వచ్ఛత ప్రతిబింబించాలని పేర్కొన్నారు. పర్యటనలో జోనల్ కమిషనర్ సోమన్నారాయణ, ఇఇ గణేష్ కుమార్; ఎఎంఓహెచ్ డా॥ సుధాకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

Please Send Us Your Valuable Feedback to itadmn.gvmc@gov.in